# గోథే ఆలోచనలు

సౌభాగ్య



# మన మనసుల్ని విశాలం చేసే గోథే కొటేషన్లు

ఆలోచన సులభం

ఆచరణ కష్టం

ఆలోచనల్ని ఆచరణలో పెట్టడం మరింత కష్టం

✶✶✶

ఏదైనా సరే పని చెయ్యడమన్నది ముఖ్యం

కీర్తిలో అంతా శూన్యం

✶✶✶

ద్వేషంలో చలనముంది

అసూయలో ఉదాసీనమైన అయిష్టముంది

ద్వేషమన్నది అసూయకన్నా ఒకడుగు ముందుంటుంది

✶✶✶

ద్వేషమన్నది ఒక ప్రత్యేకమైన లక్షణం

అత్యల్పస్థాయిలో సంస్కృతి ఎక్కడుంటుందో

అత్యల్పస్థాయిలో నాగరికత ఎక్కడుంటుందో

అక్కడ ద్వేషమన్నది బలంగా వుంటుంది

✶✶✶

సౌందర్యానికి ఆదర్శం నిర్మలత్వం, నిరాడంబరత్వం

✶✶✶

రహస్యమైన ప్రకృతి సూత్రాల ఆవిష్కరణ
సౌందర్యంలో వుంది
లేకుంటే మనం మనకెప్పుడూ
అందకుండా మిగిలిపోయేవాళ్ళం

***

ప్రతీ మనిషి వీలయితే ప్రతిరోజూ
కనీసం ఒక పాట వినాలి
లేదా ఒక కవిత చదవాలి
లేదా ఒక అందమైన చిత్రం చూడాలి

***

నా దగ్గరున్నదేదో నేను సంతోషంగా దాచుకుంటాను
తగినంత లాభం కలగకపోయినా
మనసు మార్పు పట్ల ఆకర్షింపబడుతుంది

***

శీలమంటే, మంచి గుణమంటే ఏమోకాదు
చిన్ని విషయాల్లోనైనా, పెద్ద విషయాల్లోనైనా
నీ అనుభూతుల్లోని ఆనందస్థాయిని
సమతూకంలో ఉంచడం

***

ప్రతిభ ఏకాంతంలో రూపొందుతుంది
వ్యక్తిత్వం ప్రపంచ ప్రవాహంలో రూపుదిద్దుకుంటుంది

***

విశ్రాంతి వద్దు!
జీవితం పరిగెడుతోంది!
మరణానికి ముందే సాహసించు

శక్తివంతమైన, విలువైన పని ఏదైనా చేయి
విజయాల గురించి విచారించకు

✶✶✶

అత్యున్నతమైన వాస్తవానికి సంబంధించిన
భ్రాంతుల్ని ఎట్లా ఆవిష్కరిస్తున్నామో
కారణాల్ని చూపడమన్నది
కళకు వున్న పద్ద సమస్య

✶✶✶

ప్రకృతి తన దారంటీ తాను వెళుతూ వుంటుంది
మన స్థాయిని బట్టి మనకు మినహాయింపులిస్తుంది

✶✶✶

మనల్నెవరూ మోసం చెయ్యరు
మనల్ని మనమే మోసగించుకుంటాం

✶✶✶

మరణమన్నది శాశ్వతత్వంలో కలిసి
కాలంతో బాటు కదుల్తూ వుంటుంది
మంచి మనిషి మరణంలో
కాలం గుండా మనం శాశ్వతత్వాన్ని చూడవచ్చు

✶✶✶

వయసు మనల్ని పసివాళ్ళని చెయ్యదు
ఎవరో చెప్పినట్లు మనల్ని నిజమైన పిల్లలుగా చూస్తుంది

✶✶✶

మనకు కొంచెమే తెలిస్తే
దాని గురించి సమగ్రంగా తెలుసుకుంటా
జ్ఞానం సందేహాల్ని పెంచుతుంది

✶✶✶

గొప్ప పనులకు ఆశ, ప్రేమ రెండు రెక్కలు

✶✶✶

కట్టెలు కాల్తాయి
ఎందుకంటే వాటిల్లో సరుకుంది కదా!
మనిషికి కీర్తి వచ్చిందంటే
అతన్లో సరుకున్నట్లే కదా!

✶✶✶

కుటుంబంలో తండ్రి రక్షణనించే శాంతి దొరుకుతుంది
ప్రపంచంలో దొరుకుతుందని వెతికితే ఫలితముండదు

✶✶✶

మనిషి ఉనికి విధి అదుపులో వుంటే
అతని జీవితం, చర్యలు సరైన మార్గంలో వుంటాయి
మనిషి లోపాల్ని సరిదిద్దేది
వైఫల్యాల్ని సరిచూసేది నిజమైన అదృష్టం

✶✶✶

మనిషి తానేమిటో అదిగానే వుండాలి
అనుభవమన్నది మన అదృష్టానికి
ఆ రోజుకి దక్కిన ఫలితంగా స్వీకరించాలి

✶✶✶

జీవితంలో ఏదీ నిర్హేతుకం కాదు
అవకాశం దానికోసం ఏర్పడిన అద్భుతమేమి కాదు

✶✶✶

వివేకవంతుడి తెలివితక్కువ పనులు అతనికి తెలుసు
ప్రపంచానికి తెలీవు అంతే!

✶✶✶

తెలివితక్కువవాళ్ళు, తెలివైనవాళ్ళు
ఇద్దరూ అపాయం లేనివాళ్ళే

సగం తెలివితక్కువవాళ్ళతో
సగం తెలివైనవాళ్ళతోనే ప్రమాదమంతా

✶✶✶

స్వేచ్ఛగా ఉన్నామనుకున్నవాళ్ళు
సంకెళ్ళలో వుంటారు

✶✶✶

స్వేచ్ఛను, ఉనికిని సంపాదించుకున్నవాడు
ఏ రోజు కారోజు వాటిని రక్షించుకుంటు వుండాలి

✶✶✶

ప్రతిదాన్ని గురించీ ఇంతకుపూర్వమే ఆలోచించారు
సమస్య ఎక్కడంటే మళ్ళీ దాన్ని గురించి ఆలోచించాల్సి రావడం

✶✶✶

ప్రతిభావంతుడి మొదటి చివరి అవసరాలు సత్యం, ప్రేమ

✶✶✶

నీ శక్తులు వృధాకాకుండా జాగ్రత్తపడు
వాటిపై ఏకాగ్రత నిలపడానికి ప్రయత్నించు

✶✶✶

తనకు సంబంధించిన తనాన్ని
తనకంటే ఎక్కువ చెయ్యడాన్నే
మనిషి సాధించాలి

✶✶✶

సమాజానికి మనల్ని సన్నిహితం చేసేది దయ

✶✶✶

యవ్వనంలో ప్రతిఒక్కడూ
ఈ ప్రపంచం తనతోనే మొదలయిందనుకుంటాడు
తనకోసమే ఉనికిలో ఉందనుకుంటాడు

✶✶✶

ప్రతి ఒక్కడూ ఇంకొొకడిలా అవుదామనుకునేవాడే
ఎదుగుదామనుకున్నవాడు ఎవరూ కనిపించడు

***

సంబంధాలకి ఎట్లా సమాప్తి పలకాలో
జీవితాన్ని ఎట్లా మొదలుపెట్టాలో
తెలిసినవాడే గొప్ప ఆనందజీవి

***

సంతోషం బంతిలాంటిది
అదెక్కడికి వెళితే దాని వెంట పరిగెడుతూ వుంటాం
అది మన కాళ్ళ దగ్గర ఆగితే
దాన్ని తంతూ వుంటాం!

***

నెమ్మదితనంలో ఆనందం దాగివుంది

***

ఏదైనా ఫలవంతం కావడానికి
నమ్మకం మొదలుకావడం ముఖ్యం
అపనమ్మకం ఆర్భాలాలు చేసినా
అదంతా శూన్యమే!

***

అన్ని విషయాల్లో నిరాశకన్నా ఆశగా ఉండడమే మేలు

***

మిత్రమా! నేను చెబుతున్నది నిజం
దేన్ని విశ్వసించాలో చెబుతాను
జీవితాన్నే నమ్ము!
అది పుస్తకాల కన్నా, వక్త కన్నా
నీకు ఎక్కువ నేర్పుతుంది

***

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Goethe+Alochanalu](http://kinige.com/book/Goethe+Alochanalu)**

* * *